# స్వచ్ఛత అందరి బాధ్యత



బోడుప్పల్ పరిధి ఈస్ట్ బాలాజీహిల్స్ కాలనీలో స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహిస్తూ చీపుర్లతో వీధులను ఊడ్చుతున్న కార్పొరేటర్ సుమన్‌నాయక్, సీనియర్ సిటిజన్స్

- పలు చోట్ల అవగాహన ర్యాలీలు
- ఏక్ తారీఖ్, ఏక్ దిన్, ఏక్ సాత్‌ను విజయవంతం చేయాలి



ఘట్‌కేసర్‌లో నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో రోడ్డును శుభ్రం చేస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థినులు

**బోడుప్పల్, సెప్టెంబర్30:** స్వచ్ఛత మనందరి బాధ్యతని బోడుప్పల్ 21వ డివిజన్ కార్పొరేటర్ భూక్యా సుమన్‌నాయక్ అన్నారు. ఆదివారం మున్సిపల్ సిబ్బంది, కాలనీప్రతినిధులు, కాలనీవాసులతో కలిసి రోడ్డుపై చెత్తను చీపుర్లతో తొలగించారు. స్వచ్ఛతపై అవగాహన, అక్టోబర్1న నిర్వహించే శ్రమదాన్ కార్యక్రమంలో మేము సైతం భాగస్వాములం అవుతామంటూ సీనియర్ సిటిజన్ ముందుకు రావడంతో అందరు అభినందించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ శానిటేషన్ అధికారులు, సిబ్బంది, సీనియర్ సిటిజన్స్ రామలింగారెడ్డి, దామోదర్, వెంకటేశ్వర్లు, వెలుగొండయ్య, రఘునాయ్, శ్రీహరిశర్మ, వెంకట్, మహిళలు, లక్ష్మి, సురేఖతదితరులు పాల్గొన్నారు.

### మున్సిపాలిటీ పరిశుభ్రతే లక్ష్యం

**ఘట్‌కేసర్,సెప్టెంబర్30:** ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరశుభ్రతే లక్ష్యంగా పాలకవర్గం, అధికారులు పనిచేస్తున్నట్లు చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్ అన్నారు.శనివారం స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా విజ్ఞాన్ మహిళా కళాశాల విద్యార్థులనుతో కలిసి చైర్‌పర్సన్,కౌన్సిలర్లు,బీఆర్ఎస్ నాయకులు రోడ్లను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కమిషనర్ ఎండీ సాబేర్,వైస్ చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు,సిబ్బంది, విద్యార్థినులు,బీఆర్ఎస్ నాయకులు,ప్రజలు ఉన్నారు.

### ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలి

**మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 30:** ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి వాతావరణాన్ని కాపాడుకోవాలని మున్సిపాలిటీ చైర్మన్ చంద్రారెడ్డి సూచించారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం నాగారం మున్సిపాలిటీ విద్యార్థులతో కలిసి పట్టణంలో భారీ ర్యాలీని నిర్వహించారు. విద్యార్థులు ప్లకార్డులు చేతపట్టుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్‌ను పూర్తి నిషేధించాలని నినాదాలు చేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ తడి,పొడి చెత్తను వేరు చేస్తూ పరిసరాలను పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కమిషనర్ రాజేందర్ కుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో ఆదివారం (ఏక్ తారీఖ్, ఏక్ దిన్, ఏక్ సాత్) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశ్‌యాదవ్, మేనేజర్ చంద్రశేఖర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాంరెడ్డి, కౌన్సిలర్లు, ప్రభుత్వ,సెరినిటీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం దమ్మాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో బహుమతులు అందజేస్తామని కమిషనర్ రాజమల్లయ్య తెలిపారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని టిఫిన్ సెంటర్లు, హోటల్స్, మాంసం దుకాణాలను చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ తనిఖీ చేశారు. ప్లాస్టిక్ కవర్లను వాడరాదని సూచించారు.కార్యక్రమంలో కమిషనర్ రాజమల్లయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రభు, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





నాగారంలో స్వచ్ఛత ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్‌చంద్రారెడ్డి, కమిషనర్ రాజేందర్ కుమార్



దమ్మాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్న కమిషనర్ రాజమల్లయ్య, అధికారులు

## ఉమంగ్ 2.0 జ్యువెలరీ ఎక్స్‌పో ప్రారంభం



ఉమంగ్ 2.0 జ్యువెలరీ అండ్ లైఫ్ స్టైల్ ఎక్స్‌పో ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్శి షా

మాదాపూర్, సెప్టెంబర్ 30 : జైన సంఘం సాంప్రదాయకంగా వ్యాపార సంఘమని, వ్యాపారం వారి రక్తంలో ఉంటుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్శి షా అన్నారు. మాదాపూర్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో శనివారం ఏర్పాటు చేసిన ఉమంగ్ 2.0 జ్యువెలరీ అండ్ లైఫ్ స్టైల్ ఎక్స్‌పో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్శి షా విచ్చేసి టీఎన్‌ఏపీటీఎస్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు జోన్ ప్రకాశ్ సేథియా, ప్రధాన కార్యదర్శి పరేష్ షా, ప్రముఖ ఆధ్యాత్మిక గురువు మహత్రియా రా, జీటో హైదరాబాద్ సభ్యులు సుశీల్ సంచేటిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అక్టోబర్ 2వరకు కొనసాగనున్న ఈ ప్రదర్శనలో బంగారు ఆభరణాలు, షో కేస్, దుస్తులు, గృహోపకరణ ఉత్పత్తులను ప్రదర్శించారు. అనంతరం కళాకారులు సాంప్రదాయ దుస్తులే ధరించి నృత్య ప్రదర్శనలు చేసి అలరించారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నాగారం మున్సిపాలిటీ 3వ వార్డులో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి

**మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 30:**మంత్రి మల్లారెడ్డి సొంత నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి తెలిపారు. శనివారం నాగారం మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు దుర్గ కాలనీలో రూ.12లక్షల మంత్రి సొంత నిధులతో చేపట్టిన సిమెంట్ రోడ్డు పనులను చైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కళావతి, కాలనీ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## 'మంద' చొరవతో తీరిన నీటి సమస్య

**బోడుప్పల్, సెప్టెంబర్30:** బోడుప్పల్ నగరపాలక సంస్థ ముదిరాజుల శ్మశానవాటికలో నెలకొన్న నీటి సమస్య మంద సంజీవరెడ్డి చొరవతో తీరింది. శ్మశానవాటికలో ముదిరాజులు ఎదుర్కొంటున్న నీటి ఇబ్బందులను స్థానిక బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి మంత్రి చామకూర మల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో మంత్రి వెంటనే స్పందించారు.సొంత నిధులు అందిస్తానని, సమస్యను పరిష్కరించాలని మంద సంజీవరెడ్డిని ఆదేశించడంతో శనివారం బోరు వేయించారు.దీంతో ముదిరాజ్ సంఘం ప్రతినిధులు మంత్రి మల్లారెడ్డికి, సమస్య పరిష్కారానికి చొరవ తీసుకున్న మంద సంజీవరెడ్డికి స్థానిక నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి కృష్ణ, బ్యాంక్ డైరెక్టర్ రమేశ్, ముదిరాజ్‌ల సంఘం అధ్యక్షుడు అనిల్‌కుమార్, రమేశ్, ప్రవీణ్, పవన్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

**ఘట్‌కేసర్:** ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్‌కు చెందిన కె.భాస్కర్‌రెడ్డికి సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు.ప్రభుత్వం రూ.44వేలు మంజూరు చేసింది. ఆ చెక్కును మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరావు అతనికి అందజేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**శామీర్‌పేట, సెప్టెంబర్ 30:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... గాజులరామారానికి చెందిన ఆగెస్నూర్ చంద్రకాంత్(50). డీసీఎంపై ఔటర్ రింగ్ రోడ్డుపై కీసర నుంచి శామీర్‌పేట వైపు వస్తున్నాడు. మార్గమధ్యలో వాహనం ఆగిపోయింది. దీంతో రోడ్డు పక్కన డీసీఎం నిలిపివేసి శామీర్‌పేట ఓఆర్ఆర్ టోల్ వద్దకు నడిచివస్తున్నాడు. గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు చికిత్స నిమిత్తం అతన్ని గాంధీ దవాఖానకు తరలించారు. పరిశీలించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. భార్య ప్రభావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రావీణ్యం పొందాలి

**శామీర్‌పేట, సెప్టెంబర్ 30** విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ప్రావీణ్యం పొందాలని ఆర్‌సీవో రజినీ, రాస్బెరి పి ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ రేచల్ బెన్నట్ సూచించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులు డిగ్రీమహిళా కళాశాల జగద్గిరిగుట్ట(శామీర్‌పేట) క్యాం పస్‌ను శనివారం రాస్బెరి పి ఫౌండేషన్ సభ్యులు సందర్శించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యబుద్ధులతో పాటు సామాజిక, సాంకేతిక రంగాలపై పట్టు సాధించాలన్నారు. ఫౌండేషన్ సభ్యులు విద్యార్థులకు స్మార్ట్ సిటీ హోమ్ ఆటోమేషన్, సెక్యూరిటీ బజార్, స్టడీ ల్యాంప్, ఆటోమేటిక్ డస్ట్ బిన్ ప్రాజెక్టును వివరించగా విద్యార్థులు ఆట-పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో రాస్బెరి పి ఫౌండేషన్ స్టేట్ లెర్నింగ్ మేనేజర్ మమత, రశ్మిత, స్టేట్ మేనేజర్ ఇన్ తెలంగాణ నిఖిల్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఇష్రత్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

**శామీర్‌పేట, సెప్టెంబర్ 30:** ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పని చేస్తున్న కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డికి ప్రజలు రుణపడి ఉంటారని మూడుచింతలపల్లి గ్రామ సర్పంచ్ జామురవి అన్నారు. మంత్రి మల్లారెడ్డి సొంత నిధులతో గ్రామంలో గొల్లకురుమ వాడలో మూడు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శనివారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగరాజు, బాలమల్లేశ్, బీరేష్, బాబు, భూపాల్, రమేశ్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్య ప్రదర్శనకు హ్యాకథాన్ చక్కని వేదిక





హ్యాకథాన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్

**మేడ్చల్, సెప్టెంబర్ 30 :** నైపుణ్య ప్రదర్శనకు హాకథాన్ సరియైన వేదిక అని మల్లారెడ్డి కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో శనివారం స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. తమకు ఉన్న సృజనాత్మక శక్తితో సాంకేతిక పరిజ్ఞాన సహాయంతో పరిష్కారాలు చూపాలన్నారు. హ్యాకథాన్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందించారు. హ్యాకథాన్‌లో 384 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, ఎస్పీవోసీ డాక్టర్ ధనలక్ష్మి, డీన్‌లు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఫీడర్ల మరమ్మతు

**శామీర్‌పేట, సెప్టెంబర్ 30:** 33-11కేవీ ఐసీఐసీఐ సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ భారత్ బయోటెక్, 11కేవీ ఎస్‌పీ-1 ఫీడర్లలో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. దీంతో ఆదివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రజాయ్ వాటర్ ఫ్రంట్, తుర్కపల్లి ఇండస్ట్రీయల్ పార్క్, ఇన్‌కార్ ఫార్మా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామన్నారు. ఈ విషయాన్ని గుర్తించి ప్రజలు, వినియోగదారులు సహకరించాలని కోరారు.